
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.8, కనిష్ఠం 19.7



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

మంగళవారం 29 అక్టోబరు 2024



● ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో టపాసుల దుకాణాలను పరిశీలిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు



ఇరువైపులా ఏపుగా పెరిగి ప్రమాదకరంగా కనిపిస్తున్న ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు

భయం భయంగా వాకింగ్

- జిల్లాకేంద్రంలో చిట్టడవిని తలపిస్తున్న ఇందిరా ప్రియదర్శిని స్టేడియం
- పాముల బెడదతో వాకర్స్ భయాందోళన
- పట్టించుకోని అధికారులు

7



ఇచ్చోడలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న టపాకాయలు

బాణసంచాతో జాగ్రత్త!!

- అప్రమత్తతే శ్రీరామరక్ష
- పర్యవేక్షణ తప్పనిసరి అంటున్న అధికారులు
- పటాకుల దుకాణాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : అగ్నిమాపక శాఖ

7

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆశ్రమ పాఠశాల తనిఖీ

- ఝరిపూనగూడలో వివరాలు సేకరించిన ఏటీడీవో నిహారిక
- స్టోర్ రూమ్ పరిశీలన

(వివరాలు 6లో)



● జిల్లాకేంద్రంలోని రాంలీల మైదానంలో ఏర్పాట్లు చేసిన టపాసుల దుకాణాలు



● అమ్మకానికి సిద్ధంగా ఉన్న టపాసులు

సిండికేట్ దందా

- జిల్లాకు యథేచ్ఛగా టపాసుల అక్రమ రవాణా
- నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల్లోనే అమ్మకాలు
- ప్రతి యేటా కోట్ల రూపాయల జీరో వ్యాపారం
- 'మామూలు'గానే తీసుకుంటున్న సంబంధిత శాఖ అధికారులు
- జిల్లాకేంద్రంలో మొత్తం 113 దుకాణాలకు అనుమతులు

ఆదిలాబాద్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): జిల్లాలో దీపావళి పండుగ దగ్గర పడడంతో టపాసుల అమ్మకానికి పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. సులువుగా వచ్చే సంపాదనకు అలవాటు పడిన కొందరు వ్యాపారులు.. సిండికేటుగా మారి టపాసుల దందాలో చక్రం తిప్పుతున్నారు. అనుమతులు మొదలుకొని.. అమ్మకాలు పూర్తయ్యే వరకు పకడ్బందీగా ప్లాన్ చేసుకుంటున్నారు. వ్యాపారులంతా సిండికేటుగా ఏర్పడి తలోకొంత పోగు చేస్తూ.. తమ దందాకు అడ్డు వచ్చిన అధికారులకు ముడుపుల రూపంలో ముట్టచెబుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాకేంద్రంలోని రాంలీలా మైదానంలో టపాసుల దుకాణాల ఏర్పాటుకు ఈసారి 115 దరఖాస్తులు రాగా.. 113 దుకాణాలకు అధికారులు అనుమతులిచ్చారు. ఇందులో ఆదిలాబాద్‌లో 60, ఇచ్చోడలో 32, ఉట్నూర్‌లో 21 దుకాణాలకు అనుమతులు ఉన్నాయి. అలాగే 5 హోల్‌సెల్ దుకాణాలు, 3టపాసులను నిల్వ చేసేందుకు గోదాంలు ఉన్నాయి. అయితే హోల్‌సెల్ షాపుల కెపాసిటి 3క్వింటాళ్లు కాగా.. గోదాంల నిల్వ సామర్థ్యం 500 క్వింటాళ్లు. కానీ కొందరు బడా వ్యాపారులు అనుమతులకు మించి గుట్టుచప్పుడు కాకుండా నిల్వ చేసుకుంటూ హోల్‌సెల్ వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే అనుమతులు పొందిన ఏఒక్క దుకాణం కూడా నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా అనుమతులు పొందేందుకు వ్యాపారులు అన్ని మార్గాల్లో అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే జిల్లాకు అక్రమ మార్గంలో భారీగా టపాసుల నిల్వలు చేరినట్లు సమాచారం. ముఖ్యంగా జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్, మావలతో పాటు ఇచ్చోడ, బోథ్, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో వ్యాపారులు హోల్‌సెల్‌గా టపాసులను విక్రయిస్తున్నారు. కేవలం జిల్లాకేంద్రంతో పాటు కొన్ని మండలాల్లోనే అనుమతులు తీసుకుంటున్న వ్యాపారులు మండల స్థాయిలో యథేచ్ఛగా అమ్మకాలు జరుపుతునట్లు తెలుస్తుంది. ఏదైనా జరుగకూడని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అయితే అన్ని తెలిసిన రెవెన్యూ, వాణిజ్య, అగ్నిమాపక శాఖల అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ప్రమాదకరంగా అమ్మకాలు

జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాలలో ప్రమాదకర పరిస్థితుల్లోనే టపాసుల అమ్మకాలు జరుగుతున్నాయి. జిల్లాకేంద్రంలోని రాంలీలా మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు జనావాసాల మధ్యనే కనిపిస్తున్నాయి. అసలు నిబంధనల ప్రకారం జనావాసాలకు దూరంగా టపాసుల అమ్మకాలను చేపట్టాల్సి ఉండగా.. అలాంటి పరిస్థితులు జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదు. తాజాగా హైదరాబాద్‌లోని హాబిడ్స్‌లో జరిగిన సంఘటనతోనైనా జిల్లా అధికారులు అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు. కిరాణా షాపులతో పాటు పలు హోల్‌సెల్ దుకాణాల్లో టపాసుల అమ్మకాలు సాగుతున్నాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. రాంలీల మైదానం చుట్టూ ఉన్న కాలనీవాసులు టపాసుల దుకాణాల ఏర్పాటుపై అభ్యంతరం చెబుతున్నా.. పట్టింపే లేకుండా పోయిందంటున్నారు. ఏదైనా జరుగకూడని సంఘటన జరిగితే బాధ్యులు ఎవరన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇదంతా అధికారులకు తెలిసినా తెలియనట్లుగానే వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జోరుగా జీరో దందా

జిల్లావ్యాప్తంగా యేటా కోట్ల రూపాయల టపాసుల జీరో వ్యాపారం జరుగు తునట్లు తెలుస్తుంది. సున్నితమైన అమ్మకాలపై ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నును చెల్లించకుండానే వ్యాపారులు అమ్మకాలు చేస్తున్నారు. జీఎస్టీ పన్ను విధానం అమలు కావడంతో ముందే ప్రభుత్వానికి పన్ను చెల్లింపులు జరిగి పోతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. అయితే కొనుగోలుదారులకు అమ్మకపు బిల్లులు ఇవ్వకుండానే ప్రభుత్వానికి ఏవిధంగా పన్నులు చెల్లిస్తున్నారో వ్యాపారులకే తెలియాలి మరి. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. తమిళనాడు రాష్ట్రంలోని శివకాసి, మహారాష్ట్రలోని నాగ్‌పూర్, తదితర ప్రాంతాల నుంచి టపాసులను అక్రమంగా దిగుమతి చేసుకుంటూ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు పెద్దఎత్తున సరఫరా చేస్తున్నారు. అధికారులు తనిఖీలు జరిపితే అక్రమ నిల్వలు బయటపడే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ

(మిగతా 6వ పేజీలో...)

ఖాళీ బిందెలతో నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 (ఆంధ్రజ్యోతి) : తమ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీవాసులు కలెక్టర్ క్యాంపు ఎదుట ఖాళీ బిందెలతో నిర సన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గతంలో ఆందోళన చేస్తే అధికారులు స్పందించి రెండు రోజులు మాత్రమే మంచి నీటిని సరఫరా చేశారన్నారు. తిరిగి కొన్ని రోజులుగా మంచినీటి సరఫరా కావడం లేదని వాపోయారు. తమ కాలనీపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాజు, సచిన్, సురేందర్, గంగుబాయి, లలితబాయి, దివేదాస్, సంతోష్, అనిత్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర నివేదిక అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నీరంజన్
- ఉమ్మడి జిల్లా నుంచి వినతుల స్వీకరణ

ఆదిలాబాద్, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేపట్టబోయే కులగణనపై ఆయా పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు చేపడుతున్న విచారణల్లో అందిన సూచనలు, సలహాలు పరిగణలోకి తీసు కుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రిజ ర్వేషన్లు ఖరారు చేస్తామని బీసీ కమిషన్ చైర్మన్ నీరంజన్ వెల్లడించారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాలోని ఆది లాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లా లకు సంబంధించిన కులగణనపై కమిషన్ సభ్యులు విచారణ చేపట్టారు. దీనికి అనుగుణంగా సమావేశ ప్రాంగణంలో జిల్లాల వారీగా వినతులు స్వీకరించేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రతి అర్జీని నమోదు చేసిన అనంతరం వారికి టోకెన్ నెంబర్ల ఆధారంగా కమిషన్ సభ్యులు ముందుకు వెళ్లేందుకు అనుమతించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేం దుకు ప్రభుత్వం బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఉమ్మడి పది జిల్లాలో నేటి నుంచి 13వ తేదీ వరకు పర్యటించి బహిరంగ విచారణ ద్వారా సలహాలు, సూచన లు స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ 9న తాము సేకరించిన నివేదికను (డాటా)ను ప్రభుత్వం ద్వారా హైకోర్టుకు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆయాజిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కులసంఘాలు, వివిధ వర్గాలు వేరు వేరుగా నోటరీ బాండ్స్‌పై తమ సలహాలు, సూచనలు సమస్యలను కమిషన్ సభ్యులకు విన్నవించారు. అంతకు ముందు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులకు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఏజెన్సీలో వందశాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రభుత్వం కొతగా తీసుకువచ్చిన ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్లతో వెనుకబడిన తరగతుల వారు నష్టపోతున్నారని వాటిని తొలగించాలని వినతి పత్రాలు అందించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు కమిషన్‌కు సూచించారు. కాగా నాయీ బ్రాహ్మణుల రిజర్వేషన్లలో ఇతర కులాలను చేర్చవద్దని నాయీబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కమిషన్‌కు విన్నవించారు. స్థానిక సంస్థల్లో బీసీ-ఈకి కూడా అవకాశం కల్పించాలని పలువురు కోరారు. అదేవిధంగా పద్మశాలీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాస్, తిరుమ లగిరి సురేందర్, బాలలక్ష్మిలు వినతి పత్రాలు అందించిన వారితో మాట్లాడి వారి సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని సూచించారు. కాగా ఏర్పాట్లను కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలె క్టర్ శ్యామలదేవి, ఆర్డీఓ వినోద్‌కుమార్‌లు పరిశీలించారు.



సమస్యలు వింటున్న బీసీ కమిషన్ చైర్మన్

జువైనల్ జస్టిస్ బోర్డు చైర్మన్‌కు స్వాగతం



చైర్మన్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ఆదిలాబాద్ జువైనల్ జస్టిస్ బోర్డ్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి.హుస్సేన్‌ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు సోమవారం పట్టణంలోని బాల రక్షక్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వారు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం పలు అంశాలపై వారు చర్చించారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి రమణయ్య, రవీందర్, చందుసింగ్, అమరేందర్ రెడ్డి, తుడూరి శ్రీనివాస్, సదీర్, గంగారాం దసరి, మోహన్ సింగ్, రజిత, సీడబ్ల్యూసీ సభ్యులు సమీరుల్లాఖాన్, సామల దశరథ్, డీసీపీవో రాజేంద్రప్రసాద్, ఎల్‌సీపీవో రమేష్ పాల్గొన్నారు.

పులివేటలో అటవీ శాఖ అధికారులు

- బోథ్, నేరేడిగొండ అడవుల్లో సంచారం

బోథ్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మూడురోజుల నుంచి బోథ్ అడవుల్లో అలజడి సృష్టించిన పులిజాడ కోసం అటవీ శాఖ అధికారులు వెతుకుతున్నారు. అయితే రెండురోజుల క్రితం బోథ్ అడవుల్లో నుంచి మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న అడవుల్లోకి వెళ్లినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆదివారం రాత్రి నుంచి పులిబోథ్, నేరేడిగొండ సరిహద్దుల్లో సంచరిస్తున్నట్లు అక్కడి ప్రజలు గుర్తించారు. పులిపాదముద్రలు బర్రెపోచంలొద్ది అడవులలో కనిపించినట్లు సమాచారం. ఏదిఏమైనా పులి తన ప్రతాపాన్ని పశువులపై చూపిం చకపోవడంతో గ్రామీణప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్‌లో చోటు



పాల్‌ను సన్మానిస్తున్న సభ్యులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ కబడ్డీ అసోసియేషన్‌లో రాష్ట్ర కార్యవర్గసభ్యునిగా జిల్లా కేంద్రానికి చెందిన రాష్ట్రపాల్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు అసోసియేషన్ బాధ్యులు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కడం పట్ల డిస్ట్రిక్ ట్రైబల్‌స్పోర్ట్స్ ఆఫీసర్ కోరెడ్డి పార్థసారధి రాష్ట్రపా ల్‌ను సన్మానించారు. జిల్లాలో కబడ్డీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బార్ కోడ్ కోసం బారులు తీరిన సోయా రైతు



బోథ్ మార్కెట్‌యార్డులో బార్‌కోడ్ కోసం క్యూలైన్‌లో నిలిచి ఉన్న రైతులు

బోథ్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : బోథ్ మార్కెట్‌యార్డులో సోయాబీన్ కొనుగోలులో సిబ్బంది వ్యవహారం వల్ల రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్న ఆరోపణలు వస్తున్నాయి. సోమవారం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన సోయాబీన్ పంట బస్తాలకు బార్‌కోడ్ వేసి ఆదిలాబాద్‌లోని గోడౌన్‌లకు పంపిస్తుంటారు. సోమవారం కొనుగోలు చేసిన సోయాబీన్ పంట బస్తాలపై బార్‌కోడ్ వేసి పంపించాల్సి ఉంది. అయితే స్థానికంగా సమయా నుకూలంగా ఉండాల్సిన సిబ్బంది సకాలంలో లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. సిబ్బంది పనితీరుపై రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 28 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్తున్న ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్‌ను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సోమవారం సత్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్‌ను పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. పట్టణాభివృద్ధికి కమిషనర్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జహీర్ రంజాని, బండారి సతీష్, సంద నర్సింగ్, రామ్ కుమార్, భూమన్న, జాఫర్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి

నార్నూర్, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని బి.గజానంద్ నార్నూర్ మాజీ సర్పంచ్ బిసి కమిషన్‌ను కోరారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ కమిషన్ చైర్మన్ నీరంజన్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడే ఉండే దళిత, గిరిజనులకు ప్రత్యేక విద్య వైద్య ఉపాధి నిరుద్యోగం సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోడ్డు నీటిరవాణా వ్యవస్థ చాలా వరకు ఇబ్బందిగా ఉంది. ఈ మేజర్ సమస్యను పరిష్కారం చేయాలి అని ప్రాంత ప్రజలు కోరుతున్నారన్నారు.

సఖి కేంద్రం సేవలను వినియోగించుకోవాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న సఖి కేంద్రం నిర్వాహకులు

సిరికొండ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మహిళలు, బాలికలకు అండగా ఉండేందుకు సఖి కేంద్రం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సఖి కేంద్రం పారామెడికల్ సుకేషనా, కౌన్సిలర్ లావణ్య సూచించారు. మండలం లోని మల్లాపూర్, ఓల్‌మద్రి, దుర్వగూడ, పిట్టబొంగరం గ్రామాల్లో సఖి కేంద్రం ఆధ్వర్యంలో ఆదివాసీ మహిళలు, విద్యార్థినులకు, అంగన్‌వాడీ, ఐకేపీ, పంచాయతీ సిబ్బందికి మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో గృహహింస, వరకట్న వేధింపు లు, ఆడపిల్లల అమ్మకం, బాల్యవివాహాలు, పాఠశాల, కళాశాలల్లో లైంగిక వేధింపులు, సైబర్‌నేరాలు, హింసల నుంచి రక్షణ కల్పించేందుకు సఖి కేంద్రం అండగా ఉంటుందన్నారు. 181 మహిళా హెల్ప్‌లైన్ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల కోసం కృషి చేయండి

- ఐటీడీఏ ఏపీవో వసంతరావు

తలమడుగు , అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమపాఠశాలలో చదువుకునే విద్యార్థులు మెరుగైన ఫలితాల కోసం చేయాలని ఐటీడీఏ ఏపీవో వసంతరావు కోరారు. సోమవారం మండలంలోని ఉమ్రి ఆశ్రమ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల చదువుకునే విద్యార్థులు సమయాన్ని వృథాచేయకుండా ఉపాధ్యాయులు అందించే సూచనలు పాటించి వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అదే విధంగా హాస్టల్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన అందించాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులను కొన్ని విషయాలు అడిగి తెలుసు కున్నారు. పండుగలకు ఇంటికి వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉండి చదువుకోవాలని సూచించారు. అనంతరం రిజిష్టర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్రి బాలికల పాఠశాలలో 240 మంది విద్యార్థులకుగాను 200 మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉన్నారు. ఇందులో ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ, పాటశాలు పాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న వసంతరావు

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏటీడీవో నిహారిక

● 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన ● ఝరి పూనగూడ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏటీడీవో


స్టోరూమ్‌ను పరిశీలిస్తున్న ఏటీడీవో నిహారిక

తలమడుగు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఝరిపూనగూడ ఆశ్రమ పాఠశాలను సోమవారం ఏటీడీవో నిహారిక తనిఖీ చేశారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఆదివారం అధ్వాన్నంగా ఝరి పూనగూడ ఆశ్రమ పాఠశాలలో నీళ్ల పప్పు, బూజు, పురుగులు పట్టిన రాగిపిండి అనే కథనం ప్రచురణ కావడంతో స్పందించిన అధికారి పాఠశాలను తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి బూజు పట్టిన రాగి పిండి ప్యాకెట్లను పరిశీలించి వార్డెన్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బియ్యం స్టాక్ ఎక్కువ ఉండటంతో వాటికి సంబంధించిన వివరాలను రిజిష్టర్లు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కాగా ఆశ్రమంలో పాఠశాలలో 220 మంది విద్యార్థులకు గాను 60 మంది విద్యార్థులే పాఠశాలకు హాజరయ్యారు. మిగతా విద్యార్థుల వివరాలు అడుగగా దీపావళి పండుగ ఉన్నందున పిల్లలందరూ ఇంటికి వెళ్లారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి విన్నవించారు. కాగా పాఠశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను మరమ్మతు చేయించాలన్నారు. అదే విధంగా పాఠశాలలో వంట గది సక్రమంగా లేదని నూతన వంట గది నిర్మాణం కోసం పీవో దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం రిజిష్టర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి, వార్డెన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్


ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న మల్లాపూర్ గ్రామస్తులు


మల్లాపూర్‌లో కడెం నది ప్రయాణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సిరికొండ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. సోమవారం మండలంలోని మల్లాపూర్‌లో దండారీ ఉత్సవాలలో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను గ్రామస్తులు డప్పు వాయిద్యాల నడుమ ఆదివాసీలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఆదివాసీల ఆరాధ్యదైవం ఏత్మాసూర్ దేవతకు పూజలు చేసి గుస్సాడీలతో కలిసి సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతీ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, కట్టుబాట్లను మార్చవద్దని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం త్వరలో దండారీ ఉత్సవాలకు రూ.15వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ మడావి బాపురావ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కడెం నది ప్రయాణం పుస్తకం ఆవిష్కరణ

సిరికొండ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సోమవారం హైమన్‌డార్ఫ్ బెట్టి ఎలిజియాబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు దుర్వ సంతోష్ రచించిన కడెం నది ప్రయాణం-ఇది ఆదివాసీ భగీరథుడి ప్రయత్నం అనే పుస్తకాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆవిష్కరించారు. కడెం నది పుట్టుక, ఉపనదుల గురించి విశ్లేషాత్మకంగా వివరించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఉట్నూర్ : ఆదివాసీ గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే విధంగా పదిలంగా ఉంచుకుంటున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. సోమవారం టక్కుగూడ, లక్కేటిపేట గ్రామాల లో జరిగిన గుస్సాడి దండారి వేడుకలకు హాజరై మాట్లాడారు.


గిరిజన నృత్యం చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే

అర్జీదారుల సమస్యలు పరిష్కరిస్తాం : పీఓ

ఉట్నూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : అర్జీదారుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ పీఓ క్యాంపు కార్యాలయ చాంబర్‌లో ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించి సమస్యలు పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు.

ఉట్నూర్ పరిధిలోని దండారికి రూ.15వేల కేటాయింపు

ఆదిలాబాద్‌అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ పరిధిలోని ప్రతి దండారికి రూ.15వేల చొప్పున కేటాయించడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్‌చార్జీ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సహాకారంతో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ పరిధిలోని 1వేయి గ్రామాలలో దండారికి రూ.15వేల చొప్పున ప్రభుత్వం కోటి 50లక్షలు దీపావళి కానుకగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆదివాసీ, గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ కాపాడుకుంటూ భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

మహారాష్ట్ర మద్యం పట్టివేత

బోథ్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుర్రాల తండా గ్రామానికి చెందిన సోలంకి లక్కన్‌సింగ్ అనే వ్యక్తి సోమవారం గ్లామర్ వాహనం ఏపీ01 ఏఈ 1583 పైన దేశిదారు మద్యం సీసాలు 190 బాటిళ్ళు కిన్వట్‌లో కొనుగోలు చేసి తీసుకొస్తుండగా గన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ రూ.6650 ఉంటుందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని సదరు వ్యక్తిని అరెస్టు చేశారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన మాజీ జడ్పీటీసీ

తలమడుగు , అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట బి.బాబన్న, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, మాజీఎంపీటీసీ వెంకన్న, రావుల నారాయణ తదితరులున్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికే కట్టుబడింది

మాజీ మంత్రి జోగురామన్న

జైనథ్, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి) దేశంలో ఉద్యమం ద్వారా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతు సంక్షేమానికేకట్టుబడి ఉందని రాష్ట్ర మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. సోమవారం బేల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తీవ్రంగా రైతు సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శిం చారు. దీని పై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పత్తి కొనుగోలు పై లోపాయికారి ఒప్పందం తగదన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో రైతుల పంటలకు 24 గంటల కరెంట్ సరఫరా రైతుబంధు, రైతు బీమా పథకాలను పకడ్బంధీగా అమలు చేశామన్నారు. రానున్నరోజుల్లో రైతుల పక్షాన ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ రావుతు మనోహర్, మాజీ ఎంపీపీ జడ్పీటీసీలు గంబీర్‌ఠాక్రె, సతీష్‌పవార్, బీఆర్ఎస్ పార్టీ బేల మండల అధ్యక్షులు ప్రమోద్‌రెడ్డి, నాయకులు తన్వీర్‌ఖాన్, తేజారావ్, దేవన్న, మంగేశ్, మనోజ్‌లు పాల్గొన్నారు.



బేలలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగురామన్న

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా సభ్యత్వ నమోదు

నేరడిగొండ, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయన్నగారి భూమయ్య అన్నారు. సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని అన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సభ్యత్వాలు కల్పించాలని సూచించారు. 50 సభ్యత్వాలను పూర్తి చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం లభిస్తుందని తెలిపారు. మండలంలోని ప్రతి పోలింగ్ బూత్‌లో 250 సభ్యత్వాలే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, మండల అధ్యక్షుడు సాబ్లె సంతోష్‌సింగ్,మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రాజశేఖర్, ఓబీసీ మోర్చనిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సయ్య, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ మండల అధ్యక్షులు తీగలనవీన్, సీనియర్ నాయకులు కొప్పుల గంగారెడ్డి, బాక్రె శేఖర్, శ్రీధర్‌రెడ్డి, జగదీప్,దీపక్, సందీప్, విజయ్, దినేష్, శ్రీనివాస్, మోతిరాం, పృథ్వీరాజ్, రంజిత్, మనోజ్, కృష్ణ, సాయి తరుణ్ తదితరులున్నారు.

అన్ని కుల సంఘ భవనాల అభివృద్ధి కృషి చేస్తా

బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్

నేరడగొండ, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తేజాపూర్ గ్రామాలలో ఎస్‌డీఎఫ్ నిధులు నుంచి రూ.4లక్షలతో బీసీ సంఘంలో ప్రహరి గోడ నిర్మాణం కోసం బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ఆడే గజేందర్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డుగంగారెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం కుల సంఘ పెద్దలు ఆడే గజేందర్‌ని శాలువాతో సన్మానించారు. బీసీ సంఘ సభ్యులు అడిగిన వెంటనే నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేసిన ఆడే గజేందర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని నిధులు ఇన్‌చార్జీ మంత్రి సీతక్క చొరవతో నియోజక వర్గానికి తీసుకొస్తానని అన్నారు. అన్ని కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ఆడే వసంత్‌రావు, బ్లాక్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్‌చందర్‌రెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీ కురుమే మహేందర్, యూత్ అధ్యక్షులు బద్దంపోతారెడ్డి, నాయకులు మత్యాల పోతన్న, తీగల విలాస్, గాండ్ల గంగాధర్, మౌలానా, గడ్డం సురేందర్, వి.రాజశేఖర్, అబూద్, సంఘ సభ్యులు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిండికేట్ దందా

(5వ పేజీ తరువాయి...)

కొరవడడంతో వ్యాపారుల ఆగడాలకు అడ్డూఅదుపే లేదంటున్నారు.

వ్యాపారులు చెప్పిందే ధర

అధిక ధరలతో టపాసుల అమ్మకాలు జరుపుతూ వ్యాపారులు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. టపాసుల దుకాణాల వద్ద ధరల పట్టికను ఏర్పాటు చేయకుండా యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. వ్యాపారులు చెప్పిందే ధరగా మారింది. అసలు టపాసుల ధరలపై ప్రజలకు ఏమాత్రం అవగాహనలేక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ధర నిర్ణయంలో వ్యాపారులదే పై చేయిగా మారింది. ఒక్కో రకమైనా టపాసులను పదింతలు పెంచి అమ్మేసుకుంటున్నా.. అడిగే వారే కరువవుతున్నారు. రెండు, మూడు రోజుల్లోనే లక్షల రూపాయలను జేబులో వేసుకుంటున్న అధికారులకు పట్టింపే లేకుండా పోతోందంటున్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు టపాసులు కాల్చి దీపావళి పండుగ జరుపుకునే పరిస్థితులే కనిపించడం లేదు. ఇకనైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేసే వారిపై కొరడా ఝులిపించి ధరలను నియంత్రణ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాం

● సురేష్ కుమార్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, ఆదిలాబాద్

జిల్లాలోని టపాసుల దుకాణాలను నిరంతరంగా పర్యవేక్షణ చేస్తున్నాం. నిబంధనలకు అనుగుణంగానే అనుమతులు ఇస్తున్నాం. మొత్తం 113 షాపులకు అనుమతులు ఇవ్వడం జరిగింది. అధిక ధరలపై ఫిర్యాదులు వస్తున్నా.. ఏయా చేయలేని పరిస్థితి ఉంటుంది. ఒకటి, రెండు రోజుల్లోనే టపాసుల వ్యాపారం ముగిసిపోతుంది. ఎమ్మార్పీ ధరల కంటే తక్కువగానే విక్రయాలు జరుగుతాయి. వ్యాపారు లు అప్రమత్తంగా ఉండి టపాసుల అమ్మకాలు జరుపాలని సూచిస్తున్నాం.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నేరడిగొండ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల, వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని హెచ్ఈఓ పవార్ రవీందర్ అన్నారు. గిరిజన్ పోషణ్ మిత్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని సోమవారం కుంటాల గ్రామంలో గల బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఇసుక స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలి

● వాహనాలను సీజ్ చేయాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు



తహసీల్దార్ జానకికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమ రవాణాను వెంటనే ఆపకుంటే ఉద్యమిస్తామని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ (ఉపభోక్త ఈవం మానవ రక్షా సమితి) జిల్లా అధ్యక్షుడు సురకంటి ఎల్లారెడ్డి సోమవారం హెచ్చరించారు. అందుకు సంబంధించి అక్రమ ఇసుక దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జానకికి ఫిర్యాదు చేశారు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లు, ఇతర వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మణచాంద గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి, సరిహద్దు మండలం మామడలోని న్యూ సాంగ్వి, కమల్‌కోట్, తదితర గ్రామాల నుండి ప్రతిరోజు రాత్రి సమయంలో టిప్పర్ల ద్వారా ఇసుకను నిర్మల్‌కు తరలించి కోట్లాది రూపాయల డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకున్నా అధికారులను బుకాయించి, కొందరికి నయానా భయానా ముట్టజెప్పి యథేచ్చగా ఇసుకను తరలిస్తున్నారన్నారు. దీనివలన స్థానికంగా ఇసుక కొరత ఏర్పడిందని, వాగులు, గోదావరి సమీప భూములు కోతకు గురవుతున్నాయన్నారు. స్థానికంగా పేదవారు ఇళ్లు కట్టుకుందామంటే ఇసుక దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అక్రమ రవాణా కారణంగా ట్రాక్టర్‌కు 1,000 రూపాయలు ఉన్న ఇసుకను 3,000ల నుంచి 4,000లకు పెంచి దండుకుంటున్నారన్నారు. చట్టప్రకారం వాగులు, గోదావరి నదిలోని ఇసుకను స్థానిక అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని నిబంధనలు ఉన్నాయన్నారు. కానీ ఇసుక స్మగ్లర్లు అధికారులు, స్థానికుల కుల కళ్లు గప్పి రాత్రి సమయంలో ఇసుకను నిర్మల్‌కు తరలించి సంవత్సరానికి కోట్లాది రూపాయలు సంపాదించి ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారన్నారు. కాబట్టి అక్రమంగా ఇసుక తరలించే వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరారు. లేదంటే కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అప్పటికీ కూడా ఆపకుంటే అన్ని గ్రామాలను చైతన్యం చేసి అధికారులు, ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

ఫిర్యాదు వచ్చిన రోజే అక్రమంగా ఇసుక తరలించే రెండు టిప్పర్లను పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను సీజ్ చేయాలని, ఇసుక తరలింపును అడ్డుకోవాలని సోమవారం ఉదయం హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సురకంటి ఎల్లారెడ్డి ఫిర్యాదు చేయగా అదే రోజు రాత్రి రెవెన్యూ అధికారులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్ 16 యూబీ 1880, టీఎస్ 16 యూబీ 3782 నెంబర్లు గల టిప్పర్లను పట్టుకున్నారు. టిప్పర్ల చేత అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఎల్లారెడ్డి సమాచారం ఇచ్చిన వెంటనే పట్టుకుని తహసీల్దార్ జానకి ఆదేశానుసారం పోలీస్ స్టేషన్ తరలించామని, విచారణ అనంతరం వాహనం సీజ్ చేస్తామని ఆర్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బాలికల ఎంపిక

లక్ష్మణచాంద, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వడ్యాల్ గ్రామంలో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జిల్లా స్థాయి, జోనల్ స్థాయి బాలి కల అండర్-17 కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు బాలి కలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంఈవో అశోక్ వర్మ తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి


ఎస్సారెస్పీ జలాశయంలో చేప పిల్లలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే


బన్సపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

దిలావర్‌పూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సాంగ్వి గ్రామ శివారులో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు జలాశయంలో చేప పిల్లలను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విడుదల చేశారు. అంతకుముందు గంగామాతను దర్శించుకుని ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. కుల వృత్తుల వారి ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. గంగపుత్రుల ఉపాధి కోసం ఈ ఏడాది సుమారు 32 లక్షల చేప పిల్లలను జలాశయంలోకి వదిలినట్లు చెప్పారు.

మండలంలోని బన్సపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వాతి, ఎంపీడీవో అరుణరాణి, బీజేపీ నాయకులు డి.ముత్యంరెడ్డి, వీరేష్‌కుమార్, విక్రమ్, రైతులు, తది తరులు పాల్గొన్నారు. మండలంలోని సాంగ్విలో గోదావరి నది తీరాన వెలసిన శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవిని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు.

సోన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సిద్దులకుంట గ్రామంలో ఎఫ్‌ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ దర్మాజీగారి రాజేందర్, బీజేపీ నాయకులు బర్ల హరీష్‌రెడ్డి, మార గంగారెడ్డి, సరికెల గంగన్న, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు శంఖుస్థాపన

సోన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సిద్దులకుంట గ్రామంలో రూ. 80.50 లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ దర్మాజీగారి రాజేందర్, బీజేపీ నాయకులు బర్ల హరీష్ రెడ్డి, మార గంగారెడ్డి, సరికెల గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఏబీవీపీ ధర్నా

నిర్మల్ అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నిర్మల్‌శాఖ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న 7,800ల కోట్ల పైగా ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని అంబేద్కర్ చౌక్ నుంచి వివేకానందచౌక్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బి. శివ మాట్లాడుతూ.. సంవత్సరకాల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,800ల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఒకవైపు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలు నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేట్ యాజమాన్యాలు మొరపెట్టుకుంటున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ ఎస్ఎఫ్ఐ కన్వీనర్ చంద్రగిరి శివ కుమార్, ఆకాష్, నగర కార్యదర్శి సాయి, మున్నా, చరణ్, జగదీష్, విశాల్, రుతిక్, నవదీప్, కార్తీక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రియాశీలక సభ్యులకు పదవుల్లో అధిక ప్రాధాన్యత

● బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్‌రెడ్డి

భైంసా, అక్టోబరు 28 : పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో వందకు పైగా సభ్యత్వాలు నమోదు చేసిన బాధ్యులకు బీజేపీ క్రియాశీలక సభ్యత్వాలు అందించి వారికి పదవుల పందేరంలో అధిక ప్రాధాన్యతనిస్తామని ఆ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం భైంసా పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముథోల్ నియోజక వర్గ క్రియాశీలక సభ్యత్వాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సాధారణ సభ్యత్వ నమోదు ప్రక్రియలో పలువురు బాధ్యులు ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా అధిక మొత్తంలో సభ్యత్వాలు నమోదు చేసి క్రియాశీలక సభ్యత్వానికి అర్హత సాధించారని తెలిపారు. రాబోయే రోజుల్లో నామినేటేడ్ పోస్టులు, పార్టీ పదవులతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో క్రియాశీలక సభ్యత్వం కలిగిన వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు, పార్టీ అభ్యర్థిత్వాలు ఆశించే ఆశావాహులందరూ క్రియాశీలక సభ్యత్వానికి అర్హత సాధించేందుకు గాను సాధారణ సభ్యత్వాలను వందకు పైగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పరిధిలోని ఏడు మండలాలు, భైంసా మున్సిపల్ పరిధిలో జరిగిన సభ్యత్వాల నమోదుపై సమీక్షించారు. ఇందులో క్రియాశీలక సభ్యత్వాల జిల్లా ఇంచార్జీ సామ రాజేశ్వర్ రెడ్డి, సహ ఇంచార్జీ రాచకొండ సాగర్, ముధోల్ అసెంబ్లీ ఇంచార్జీ సుష్మారెడ్డి , అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, భైంసా పట్టణ అధ్యక్షులు ఏనుపోతుల మల్లేశ్వర్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జాదవ్ రాజేష్ బాబుతో పాటు పలువురు పాల్గొన్నారు.

నియమ నిబంధనలు పాటించని

ఆసుపత్రులపై కఠినచర్యలు

● ప్రజాఆరోగ్యం, కుటుంబ సంక్షేమ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు

నిర్మల్ అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠినచర్యలు తీసుకుంటామని ప్రజాఆరోగ్యం, కుటుంబ సంక్షేమం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు హెచ్చరించారు. సోమవారం జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను కెమికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, జోనల్ టాస్క్‌ఫోర్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాన్‌బాబు మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010, రూల్స్ 2022 అన్ని ఆసుపత్రులు విధిగా పాటించాలని, నియమ నిబంధనలు ఉల్లంఘించిన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఆసుపత్రిలో సేవల రుసుములను తెలిపే చార్ట్‌ను ప్రదర్శించాలని, దానికి అనుగుణంగానే రుసుములు తీసుకోవాలని కోరారు. అన్ని ఆసుపత్రుల్లో చికిత్స అందించే వైద్యుల పేర్లు, వారి అర్హత తెలిపే పత్రాలను ప్రదర్శించాలన్నారు. వైద్యులు మారినట్లయితే విధిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలియజేయాలని కోరారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్, ఫైర్ సేఫ్టీ ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రతి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. గాయత్రి ఆసుపత్రిలో నిర్మల్‌లో పలు లోపాలను గుర్తించడం జరిగింది. ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు, సిబ్బంది, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్, పారామెడికల్ బోర్డు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, బృంద సభ్యులు, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

సోన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ జేడీ డాక్టర్ జాన్ బాబు తనిఖీ చేశారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయించుకోవాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు అన్నారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాంపిల్ సర్వే అసెస్మెంట్ యూనిట్ (ఎస్ఎస్‌సీఏయూ) రాష్ట్ర సభ్యులు వెంకటేశ్వరచారి, సకలారెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి, డీఎంఎస్ హెచ్‌వో డా. కే. రాజేందర్, డా. రవీందర్ రెడ్డి, డా. శ్రీనివాస్ పీహెచ్‌సీ, గంగన్న, కిషన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో

ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

సోన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండల కేంద్రానికి చెందిన సురేష్(39) మద్యం మత్తులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మృతుడు గత కొన్ని సంవత్సరాల నుండి మద్యానికి బానిసై మద్యం తాగుతూ ఎలాంటి పని చేయకుండా తిరుగుతున్నాడన్నారు. రెండు రోజుల క్రితం మృతుడి అమ్మ తన చెల్లి ఇంటికి వెళ్లగా... ఆదివారం తన భార్య శశిమాల తన బంధువుల పండగ ఉందని అడెల్లి పోచమ్మకు తన పిల్లలతో వెళ్లింది. మృతుడు ఒంటరిగా తన ఇంట్లోనే ఉన్నాడు. మద్యం తాగి ఉన్న మృతుడు జీవితంపై విరక్తితో తన ఇంట్లో స్లాబ్ కొక్కెంకు చీరతో ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది. సాయంత్రం ఏడు గంటలకు ఇంటికి వచ్చి తన భార్య చూడగా ఉరివేసుకొని చనిపోయి కనిపించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు సోన్ ఏఎస్సై షేక్ హైమద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

చిరుతపులి సంచార ప్రదేశాల పరిశీలన

సారంగాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల సహ్యాద్రికొండల్లో గత నాలుగు రోజుల నుండి చిరుతపులి సంచరిస్తున్న పరిసర ప్రాంతాలను సోమవారం బాసర సర్కిల్ ఐఎఫ్ఎస్ శరవన్‌తో పాటు అటవీశాఖ అధికారులు నాగిబాబు, షేక్ ఆదం, రామకృష్ణ, వేణుగోపాల్, నజీర్ ఖాన్, సంతోష్‌లు పరిశీలించారు.

ఆంధ్రజ్యోతి ఫోకస్



• మైదానంలో ముళ్ల పొదలతో కనిపిస్తున్న దృశ్యం

• మరుగుదొడ్ల వద్ద ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, అపరిశుభ్రత వాతావరణం

చిట్టడివిలా.. స్టేడియం!

» ఇందిరా ప్రియదర్శిని మైదానంలో కనిపించని పారిశుధ్యం

» ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు » ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాకర్స్



• అపరిశుభ్రంగా కనిపిస్తున్న మైదాన ప్రాంతం

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) అనునిత్యం జిల్లా అధికార యంత్రాంగం కళ్ల ముందే కనబడే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో అపరిశుభ్రత తాండవిస్తోంది. ఆ స్టేడియం వైపు నిత్యం వేల సంఖ్యలో కాలినడకతో పాటు వివిధ వాహనాలలో వెళ్తున్న ప్రాంతమిది. దీనికి ప్రత్యేకాధికారి సైతం ఉన్నాడు. ఆట పాటలతో వివిధ క్రీడలతో ఎప్పటికప్పుడు కళ్ల ముందే కదలాడే ఇందిరా ప్రియదర్శిని మైదానంలో అపరిశుభ్రతను తొలగించడంపై అధికారులు మాత్రం శ్రద్ధ వహించడం లేదు. దీంతో అటుగా వెళ్లే ప్రజలతోపాటు అనేకమంది అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

• ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

ప్రజాప్రతినిధుల మహాసభలతోపాటు ఎన్నో జాతీయ, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడలకు నెలవైన ఇందిరా ప్రియదర్శిని మైదానం చుట్టూ కూడా పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారింది. విష పురుగులు మైదానంలోకి వచ్చి ఎందరో మందిని భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఏదైనా సభలు నిర్వహిస్తే తప్ప మైదానంలోని మొక్కలను తొలగించే పరిస్థితి కనిపించడం లేదు. ఈ మైదానానికి ఆనుకుని అనుసంధానంతో జిల్లా క్రీడల అధికారి కార్యాలయం ఉన్నప్పటికీ ఆయన సైతం తూతూ మంత్రంగానే చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాక్రీడల అధికారి ఉంటునటువంటి ఆ ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిన ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చాలామంది వాకర్స్ ఇదే మైదానంలో వాకింగ్ చేస్తుండడం గమనార్హం. అయిన పిచ్చిమొక్కలను తొలగించడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని అధికారి తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

• తప్పని ఇబ్బందులు

జిల్లాకేంద్రానికే తలమానికంగా ఉన్న ఇందిరా ప్రియదర్శిని మైదానం ఎన్నో సభలు సమావేశాలకు ఆశ్రయం ఇస్తోంది. కానీ నేడు ఆ మైదానం చుట్టూ పిచ్చిమొక్కలు, అపరిశుభ్రత వాతావరణం నెలకొని దుర్గంధం వెదజల్లుతోంది. కళ్లముందే అపరిశుభ్రత, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగినట్లు కనిపిస్తునప్పటికీ వీటిని తొలగించాల్సిన ఆలోచన సదరు అధికారికి రాకపోవడం గమనార్హం. దీంతో నిత్యం వందలమంది వాకింగ్ చేసే వాకర్స్ వీటి నుంచి వచ్చే దుర్గంధంతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా స్వయంగా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ మైదానం ప్రాంతం చుట్టూ అపరిశుభ్రత నెలకొని పిచ్చిమొక్కలు పెరిగిన ఎందుకు పట్టించుకోవడం లేదని వృద్ధులు, మహిళలు, యువకులు, యువతులు ప్రశ్నిస్తున్నారు. సదరు అధికారి నిర్లక్ష్యంపై మండిపడుతున్న వారు సత్వరమే శ్రద్ధ వహించి అపరిశుభ్రత వాతావరణం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా వాకర్స్ నిత్యం వాకింగ్ చేసే ప్రాంతంలో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు పెరిగి ఉండడంతో విషపురుగులు బయటకు వచ్చి ఏ ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అందుకు ఇలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మైదానంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు ఇలా..

ఆంధ్రజ్యోతి పరిశీలన



రాంపూర్‌గూడ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆహారంగా అందించిన కిచిడి

వండిందే మెనూ.. పెట్టిందే తిను!

• మెనూ పాటించని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు

• చిన్నారులు, గర్భిణి, బాలింతలకు అందని పోషకాహారం • పట్టించుకోని అధికారులు



మూసి ఉన్న చిన్న గోధుమల్లే అంగన్‌వాడీ కేంద్రం

సిరికొండ, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): చిన్నారులు, గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ మాతా శిశు మరణాలను నివారించే సంకల్పంతో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఇష్టారాజ్యంగా సాగుతోంది. చిన్నారులు, గర్భిణీ, బాలింతల్లో రక్తహీనతను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నాయి. కానీ సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అవి నామమాత్రంగానే అందుతున్నాయని, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎక్కడా దానికి సంబంధించిన మెనూ పాటించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. చిన్నారులు అంగన్‌డీ కేంద్రాలకు రాకున్నా రిజిష్టర్లలో మాత్రం పూర్తిస్థాయిలో వస్తున్నట్లు పక్కాగా హాజరు నమోదు చేస్తున్నారు. పలు కేంద్రాల్లో ఇలా హాజరు నమోదు చేసి పౌష్టికాహారం సరుకులు, నూనె, పాల ప్యాకెట్లు, పప్పులు, గుడ్లు వంటివి మాయం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల సిరికొండ మండలంలో పర్యటించిన సందర్భంలో కలెక్టర్ రాజార్షిషా పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం అందేలా పర్యవేక్షించాలని మండలస్థాయి అధికారులను ఆదేశించారు. మండలస్థాయి అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, అంగన్వాడీ టీచర్‌లను మందలించినా వారి తీరు మారడం లేదని గ్రామస్థులు వాపోయారు. సిరికొండ మండలంలోని రెండు సెక్టార్‌ల పరిధిలో ఇద్దరు సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. కాగా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కొన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు తెరచుకోవడం లేదు. మరికొన్ని కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు మొక్కుబడిగా హాజరవుతున్నారు. పాలు, గుడ్డు, ఆకుకూరల జాడే లేదు. రికార్డుల్లో ఉన్న సంఖ్యకు సెంటర్లో ఉన్న పిల్లల సంఖ్య కు అసలు పొంతన లేకుండా ఉంది. చాలాకేంద్రాల్లో ఐదు నుం చి 10 మంది పిల్లలు లేకున్నా ఎక్కువ మంది పిల్లలు ఉన్నట్లు రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. ప్రభుత్వం అందించే సరుకులను కార్యకర్తలు సక్రమంగా పంపిణీ చేయకుండా చేతివాటం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదంతా జరుగుతున్న సెక్టార్ ఇన్‌చార్జీలుగా ఉన్న సూపర్‌వైజర్లు చేతివాటం పొందిచూసి చూడనట్లుగా వ్యవహరించడమే కాకుండా మండలానికి వచ్చి అంగన్‌వాడీ కేంద్రాలను సకాలంలో సందర్శించడం లేదు. ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రం మొక్కుబడిగా హాజరవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అంగన్‌వాడీ కేంద్రాలపై ఐసీడీఎస్ ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపించింది. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు చాలామంది సమయపాలన పాటించడం లేదు. అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రతీనెలకు నిర్వహించాల్సిన సెక్టార్ సమావేశాలను మొక్కుబడిగా నిర్వహించి మమా అనిపిస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



అంగన్‌వాడీలో వివరాలు సేకరిస్తున్న కలెక్టర్ (ఫైల్)

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

• శారద, సూపర్‌వైజర్, సిరికొండ సెక్టార్

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారం మెనూ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అంగన్‌వాడీ కేంద్రాలకు సరిపడా కార్యకర్తలు లేనందునా అంగన్‌వాడీ అందడం లేదని మా దృష్టికి వచ్చింది. దీన్ని పరిశీలిస్తున్నాం. డుమ్మా కొట్టిన అంగన్‌వాడీ టీచర్‌లతోపాటు, అవకతవకలకు పాల్పడిన టీచర్‌లపై కూడా చర్యలు తీసుకుంటాం.



చిన్నారులూ జాగ్రత్త

అప్రమత్తతే శ్రీరామరక్ష

• బాణాసంచాతో జాగ్రత్త.. • అప్రమత్తతే శ్రీరామరక్ష • పర్యవేక్షణ తప్పనిసరంటున్న నిపుణులు

ఇచ్చోడ, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ చిన్నాపెద్ద అంతా సంతోషంగా జరుపుకునే పండుగ. ఈ పండుగంటే ఎంత సంతోషమో.. నిర్లక్ష్యం చేస్తే అంత ప్రమాదకరంగా కూడాను. ముఖ్యంగా చిన్నారులు చాలా అప్రమత్తంగా ఉండాలి. పెద్దల సమక్షంలో బాణాసంచా కాల్చాలి. నిర్లక్ష్యం వహిస్తే జీవితమే చీకటిగా మారుతుంది. వైద్యులు అగ్నిమాక శాఖ అధికారులు చెప్పే సూచనల ప్రకారంగా బాణాసంచాలను కాల్చితే ఎలాంటి సమస్య ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. పండుగ సందర్భంగా అగ్నిమాపక శాఖ, వైద్యాధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటారు. టపాసుల దుకాణాలను పర్యవేక్షిస్తుంటారు. ఈ నేపథ్యంలో దీపావళి పర్వదినం రోజు పాటించాల్సిన జాగ్రత్తలపై కథనం..

:: తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవీ ::

ఒకరు బాణసంచాకాల్చుతుంటే మరొకరు సరదాగా భయపెట్టడం లాంటివి చేయొద్దు. బాణసంచా కల్చేటప్పుడు పాదరక్షలు, కళ్లజోడు ధరించాలి

• వృద్ధులు, మహిళలు, రోగులు, దివ్యాంగులకు దూరంగా టపాసులు కాల్చడం చాలా మంచిది. చాలామంది బాణసంచాలను చేతిలో పట్టుకుని కాల్చుతారు. భూమి మీద పెట్టి కాల్చాలి. జన సంచారం ఉండే ప్రదేశాల్లో కాల్చరాదు.

• బాణాసంచా కాల్చే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే పరుగు తీయకండా వెంటనే మంటలపై నీరు పోయాలి. గాయాలపై నీరు పోయకూడదనేది అపోహని నిపుణులు నిర్ధారించారు. గుండెపోటు ఉన్నవారు పెద్ద శబ్దాలకు దూరంగా ఉండాలి.

• ముఖ్యంగా శ్వాసకోస వ్యాధులున్న వారు చిచ్చుబుడ్ల లాంటివి, పొగ వచ్చే బాణసంచాకు దూరంగా ఉండాలి.

• దీపావళి పండుగ అయిన తర్వాత కాలిన బాణాసంచాలను, వ్యర్థాలను ఇంటి ముందర పడేసి కాల్చడం లాంటివి చేస్తాం. వాటిలో కాలే స్వభావం ఉంటుంది. ఒక్కసారి పేలిముఖం కాలడం లాంటివి జరుగుతుంటాయి. దీనివల్ల కంటికి ముఖానికి తీవ్ర గాయాలయ్యే అవకాశాలున్నాయి.

టపాసులు కాల్చేటప్పుడు ఇవి పాటించాలి

అనుమతి ఉన్న దుకాణాల్లోనే టపాసులు కొనుగోలు చేయాలి. బాణసంచా కొనుగోలుకు చిన్నపిల్లలను తీసుకెళ్లొద్దు. బాణసంచా ఎక్కడ పడితే దాచొద్దు. సురక్షిత ప్రాంతాల్లోనే నిల్వ చేయాలి. బాణసంచా కాల్చేటప్పుడు ప్రమాదం జరిగితే 101 నంబరుకు ఫోన్‌చేయాలి. ఖాళీ ప్రదేశాల్లోనే బాణసంచా కాల్చాలి. రోడ్డుపై బాణసంచా కాల్చే సమయంలో వాహనదారులను చూసి జాగ్రత్తగా కాల్చాలి. పెట్రోల్ బంకులు, పూరిగుడిసెలు, గడ్డివాముల వద్ద కాల్చొద్దు. ముఖ్యంగా రాకెట్లు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

దుకాణాల్లో ఈ జాగ్రత్తలు తప్పనిసరి

బాణసంచా దుకాణాలకు మధ్య 3మీటర్ల దూరం ఉండాలి. ప్రతీ దుకాణం వద్ద 200లీటర్ల నీటి సామర్థ్యం గల రెండు బ్యారెళ్ల నీరు. రెండు బకెట్ల ఇసుక సిద్ధంగా ఉంచుకోవాలి.



నిబంధనల ప్రకారమే నిర్వహించాలి

• భీమేష్, సీఐ, ఇచ్చోడ

అగ్నిమాపక శాఖ నిబంధనలు, సూచనల ప్రకారం దుకాణాలను నిర్వహించాలి. అగ్నిమాపకశాఖతో పాటు పోలీసు, రెవెన్యూ, పంచాయతీ వారి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. నిబంధనలను పాటించకుంటే చర్యలు తప్పవు.



అనుమతి ఇస్తేనే టపాసులు అమ్మాలి

• అశోక్, అగ్నిమాపక శాఖ అధికారి, ఇచ్చోడ

టపాసుల దుకాణాలకు పూర్తి అనుమతులు వచ్చేవరకు ఏర్పాటు చేయొద్దు. ఆన్‌లైన్‌లో చలనా కట్టిన తర్వాత వారు ఎంచుకున్న స్థలం అనుకూలంగా ఉందో లేదో పరిశీలించిన తర్వాత డీఎఫ్‌వో నుంచి తాత్కాలిక లైసెన్సు వస్తుంది. ఆర్‌డీఓ తుది లైసెన్స్ మంజూరు అవుతుంది.



మర్కటం ప్రాణసంకటం



క్రర చూపితే భయపెడుతున్న కోతి (మర్కటం)

- జిల్లాలో కోతుల వరుస దాడులతో బెంబేలెత్తుతున్న జనం
- ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు జంకుతున్న ప్రజలు
- వీధులన్నీ గుంపులతో హైజాక్
- చేతిలో కర్ర లేకుండా నడవలేని పరిస్థితి
- బెదిరిస్తే ఎదురు దాడి
- ఇప్పటికే చాలా మందికి గాయాలు
- మంకీ రెస్క్యూ సెంటర్‌ను పట్టించుకోని స్థానిక పాలకవర్గాలు

నిర్మల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకేంద్రంతో పాటు భైంసా, ఖానాపూర్ పట్టణాల్లోనే కాకుండా చాలా గ్రామాల్లో కోతులతో జనం తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. కోతులు వెంటాడుతూ దాడులు జరిపిన సంఘటనలతో ఇప్పటికే పలువురు మృతి చెందగా వందల మంది గాయాల పాలయ్యారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలో కోతులు ఓ మహిళను వెంటాడి ఆమె మరణానికి కారణమైన సంఘటన మరోసారి అంతటా కలకలం రేపుతోంది. కాగా ప్రతీరోజు 50 మందికి తగ్గకుండా కోతుల దాడుల్లో గాయపడి ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్‌సింగ్ తెలిపారు. దీనిని బట్టి ఇక్కడ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలిసిపోతోంది. ముఖ్యంగా గత ఐదారు నెలల నుంచి కోతుల గుంపుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం జనాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.

ఎదురు దాడులతో జనం బెంబేలు

కోతుల ఎదురు దాడులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లోని గల్లీలలో కోతుల బీభత్సం కొనసాగుతోంది. వీధులన్నింటినీ కోతులు హైజాక్ చేసి గంటల తరబడి హంగామా సృష్టిస్తున్నాయి. గల్లీలలో కోతుల గుంపులన్నీ భారీ సంఖ్యలో గలాటా చేస్తున్న కారణంగా జనం ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక అవస్థల పాలవుతున్నారు. చేతిలో కర్ర లేకుండా ఒక గల్లీ నుంచి ఇంకో గల్లీకి దాటి వెళ్లలేని పరిస్థితి ఉంది. ఒకవేళ ఎవరైనా ఒక కోతిని బెదిరిస్తే పదులసంఖ్యలో కోతుల గుంపులు వచ్చి ఎదురుదాడి చేస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది మున్సిపల్ అధికారులకు ఫారెస్ట్ అధికారులకు కోతుల విషయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ చర్యలు తీసుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లల్లోకి చొరబడుతున్న కోతులు అక్కడి పంట చేలను సైతం నాశనం చేస్తున్నాయని అంటున్నారు. గుంపులు గుంపులుగా పంటలపై దాడులు చేస్తుండ డంతో రైతులు రాత్రింబవళ్లు వాటిని అడ్డుకునేందుకు కపలా కాసు_న్నారు. పంటలను కోతుల నుంచి రక్షించుకోవడం రైతులకు, వాటి నుండి ప్రాణాలను కాపాడుకోవడం ప్రజ లకు సవాలుగా మారుతోంది. ఇప్పటికూనా సంబంధిత అధికారులు కోతుల నుంచి జనాన్ని, రైతులను కాపాడేందు కోసం చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



కోతులకు ఆపరేషన్‌చేస్తున్న వైద్యుడు (ఫైల్)

పట్టించుకోని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలు

కోతుల నుంచి రక్షించే విషయంలో సంబంధిత మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలున్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని కోతులను మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు పట్టుకొని నిర్మల్‌లోని కోతుల పునరావాస కేంద్రానికి తరలించాల్సి ఉంది. అయితే కోతులు పట్టే వ్యవహారం ఖరీదుగా మారిపోవడమే కాకుండా కోతులు పట్టేవారు కూడా అందుబాటులో లేకపోతుండడం సమస్యను మరింత జటిలం చేస్తుందంటున్నారు. మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో కోతులను పట్టు కునేందుకు ఎలాంటి బడ్జెట్ లేకపోవడం ఓ సమస్యగా మారిందంటు న్నారు. అయితే కొన్ని గ్రామ పంచాయతీలు మాత్రం సాధారణ నిధుల నుండి కోతులను పట్టుకొని నిర్మల్ పునరావాసానికి తరలిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం ఇక్కడి చించోలి వద్ద గల కోతుల పునరావాస కేంద్రానికి సిద్దిపేట, నర్సాపూర్ మున్సిపాలిటీల నుండి దాదాపు 500ల కోతులను కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం తీసుకు వచ్చినట్లు ఇక్కడి పశువైద్యాధికారి తెలిపారు. అయితే జిల్లా నుంచి మాత్రం ఆశించిన రీతిలో పునరావాస కేంద్రానికి కోతులను స్టెరిలైజేషన్ కోసం తీసుకురాక పోతుండడం విమర్శలకు తావి స్తోంది.

మూడున్నరేళ్ల నుంచి రెండు వేల లోపే స్టెరిలైజేషన్లు

జిల్లా కేంద్ర సమీపంలోని చించోలి (బి) గండిరామన్న హరితవనంలో 2020లో ఏర్పాటు చేసిన మంకీ రెస్క్యూ అండ్ రిహాబిటేషన్ సెంటర్ (కోతుల పునరావాస కేంద్రం)లో ఇప్పటి వరకు రెండు వేలలోపు కోతు లకు మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు (స్టెరిలైజేషన్) చేశా రు. ఇక్కడ 2020 డిసెంబర్‌లో కోతుల పునరావాస కేంద్రాన్ని దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని ము న్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో గల కోతులను పట్టుకొని ఇక్కడి కేంద్రానికి తీసుకురావాల్సి ఉంది. ఇక్కడ స్టెరిలైజేషన్లు కాగానే వాటిని తిరిగి అదే ప్రాంతానికి పంపుతారు. ప్రతీరోజు 20కి పైగా కోతులను స్టెరిలైజేషన్ చేసే సౌకర్యం ఇక్కడ ఉన్నట్లు పశువైద్యాధికారి తెలిపారు. ఇక్కడి కేంద్రంలో 150కి పైగా కోతులకు స్టెరిలైజేషన్ చేసి వారం రోజులపాటు ఇక్కడే పునరావాసం కల్పించే సౌకర్యం కూడా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇక్కడ ఉన్న సౌకర్యాలకు అనుగుణంగా ఇప్పటి వరకు దాదాపు 5 నుంచి 10 వేల కోతులకు స్టెరిలైజేషన్ చేసే అవకాశం ఉన్నప్పటికీ రెండు వేల లోపు కోతులకు మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరగడం గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందంటున్నారు. జనాలు కోతుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఈ పాలకవర్గాలు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతీరోజు 50 మంది గాయపడుతున్నారు

కోతుల దాడులతో గాయపడి చికిత్స కోసం వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గతంలో ఆసుపత్రికి కోతుల దాడిలో గాయ పడి 20 మంది వరకు వచ్చేవారు. ప్రస్తుతం ఆ సంఖ్య 50 దాటి పోతుంది. వీరందరికీ యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇచ్చి అన్ని రకాల చికిత్సలు అందిస్తున్నాం. ఆసుపత్రిలో మందుల కొరత లేదు.

డాక్టర్ గోపాల్‌సింగ్, సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రి

ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్

నిర్మల్ అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇళ్ల వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఒకే సమస్యపై ప్రజలు మళ్లీమళ్లీ దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇప్పటి వరకు శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరచాలని, దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బదిలీ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కలెక్టరేట్‌లో పనిచేస్తున్న స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ వి.భుజంగరావు ఖమ్మం డీఆర్‌వోగా బదిలీ అయ్యారు. సోమవారం రెవెన్యూశాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ రాష్ట్రంలోని పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మంచిర్యాల నుండి వి. రాములు బదిలీపై రానున్నారు.

జిల్లాకు చెందిన గాయకులకు ప్రశంసాపత్రాల అందజేత



సినీనటుడు సుమన్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న శోభారాణి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రానికి చెందిన గాయని గాయకులు బట్టు శోభారాణి, శంకర్ దంపతులు సోమవారం ప్రముఖ సినీనటుడు సుమన్ నుంచి ఉత్తమ గాయకులుగా ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలు అందుకున్నారు. హైదరాబాద్‌లోని త్యాగరాజ గానసభలో జరిగిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. శోభారాణి డీఆర్డీవో కార్యాలయంలో పని చేస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అల్లోల

సారంగాపూర్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండలంలని చించోలి(బి) గ్రామానికి చెందిన రాజు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని సోమవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.